

హైదరాబాద్ వార్త


# అవగాహనే అగ్ని ప్రమాదాలకు అడ్డుకట్ట

**-ఫైర్ సేఫ్టీ వారోత్సవాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్**




సమావేశంలో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాల నివారణకు ఏం చేయాలనే అంశంపై అందరిలో అవగాహన అవసరమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఫైర్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా హైడ్రా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. ఒక్క అగ్ని ప్రమాదం కూడా జరగకూడదు అనే లక్ష్యంతో అందరూ కలసి పని చేస్తే తప్పకుండా సాధ్యమవుతుందని అన్నారు. ఫైర్ సేఫ్టీ విధానాలను అందరూ అనుసరించేలా చర్యలు తీసుకోవాలని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తరచూ అగ్ని ప్రమాదాలు జరిగాయని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో .. ఈ సమస్యపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. అగ్ని ప్రమాదాలు ఎక్కడ ఎక్కువగా సంభవిస్తున్నాయి.. అందుకు గల కారణాలేంటి.. ఇలా సమగ్ర సమాచారంతో డేటా ఉంటే.. వాటిని నివారించడానికి మార్గాలు సులభతరం అవుతాయన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ షార్ట్ ఫిల్మ్లు రావాలని కమిషనర్ సూచించారు. అంతకు ముందు హైడ్రా ఫైర్ విభాగం అదనపు సంచాలకులు పాపయ్య, హైడ్రా ఎస్పీ సుదర్శన్, హైడ్రా ఫైర్ విభాగం రీజనల్ ఆఫీసర్ జయప్రకాష్ అగ్ని ప్రమాదాల నివారణపై మాట్లాడారు. ఆసుపత్రులు, కార్యాలయాలు, పరిశ్రములు, వాణిజ్య సముదాయాలలో ఫైర్ సేఫ్టీ విభాగాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విలువైన సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన పనిముట్లు వినియోగంపై అవగాహన ఉండాలన్నారు.

# నిమ్స్ ఎమర్జెన్సీ బిల్డింగ్‌లో అగ్నిప్రమాదం

**-ఐదవ అంతస్తు నుంచి దట్టమైన పొగలు**
**-అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది**
**-రోగులు ఎలాంటి ఇబ్బంది లేదు: డైరెక్టర్ బీరప్ప**





**హైదరాబాద్, ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి అత్యవసర వైద్య విభాగంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఐదో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. కిటికీల నుంచి దట్టమైన పొగలు బయటకు రావడంతో అక్కడున్నవారు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలికి చేరుకొని మంటలు అదుపు చేశారు. ఐదో అంతస్తులో రోగులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈసందర్భంగా ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంపై డైరెక్టర్ డా. బీరప్ప స్పందించారు. " శనివారంసాయంత్రం 4.30 సమయంలో ఐదో అంతస్తు ఆడిటోరియంలో షార్ట్ సర్క్యూట్తో చిన్నపాటి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ముందు జాగ్రత్త చర్యగా నాలుగో అంతస్తులో మేమే కావాలని విద్యుత్ సరఫరా నిలిపేశాం. ఈ ఫ్లోర్లోని రోగులను వేరే వార్డుకు షిఫ్ట్ చేశాం. అగ్ని ప్రమాదం జరిగిన చోట రోగులు ఎవరూ లేరు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని తెలిపారు.

**నిమ్స్‌లో అగ్ని ప్రమాదంపై ఆరా తీసిన మంత్రి దామోదర**

హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) ఎమర్జెన్సీ బిల్డింగ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు. అధికారులను అడిగిన ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. వేసవి కాలం కావడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నిమ్స్ ఎమర్జెన్సీ బిల్డింగ్‌లోని 5వ అంతస్తులో ఆడిటోరియం వద్ద (నాన్ పేషెంట్ ఏరియా) షార్ట్ సర్క్యూట్ జరిగినట్టు ఆసుపత్రి అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పొగలు వచ్చిన వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, మంటలు అంటుకోకుండా చర్యలు తీసుకున్నారని అధికారులు మంత్రికి చెప్పారు. ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అస్తి నష్టం కూడా జరగలేదన్నారు.ప్రమాదం గురించి మంత్రి దామోదర రాజనర్సింహ హాస్పిటల్ డైరెక్టర్ బీరప్పతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకు న్నారు. ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఎఐజీ ఆసుపత్రి మాజీ మహిళా ఉద్యోగి ఆత్మహత్యాయత్నం



**హైదరాబాద్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఏఐజీ ఆసుపత్రి మాజీ మహిళా ఉద్యోగి ఆత్మ హత్యాయత్నం చేసింది. బంజారాహిల్స్‌లోని నిర్మాణంలో ఉన్న ఏఐజీ ఆసుపత్రి పైకి ఎక్కిన ఓ యువతి, భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు యత్నించింది. యాజమాన్యం తనకు భరోసా కల్పిస్తేనే కిందకు దిగుతానని బెదిరింపులకు దిగుతోంది. ప్రస్తుతం ఆ మహిళను కిందకు దింపేదుకు పోలీసులు యత్నిస్తున్నారు. ఆ మహిళను ఆసుపత్రి మా జీ ఉద్యోగి శివలీలగా గుర్తించారు. ఇటీవల ఆమెను ఉద్యోగం నుంచి ఆసుపత్రి యాజమాన్యం తొలగించింది. తన ఉద్యోగం తనకు ఇవ్వాలంటూ శివలీల డిమాండ్ చేస్తోంది.

## ఇడి కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నిరసన



**సైఫాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** నేషనల్ హెరాల్డ్ కేసులో మనీల్యాండరింగ్‌కు ఎఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఈడి అధికారులు చార్జీషీట్‌లో చేర్చినందుకు నిరసగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు శనివారం బషీర్‌బాగ్‌లోని ఈడి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉదయం ఒక్కొక్కరుగా వచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈడి కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన ప్రదర్శన చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి, బిజెపికి వ్యతిరే కంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయాన్ని ముట్టడించి, లోపలికి చొచ్చుకుని వెళ్ళడానికి ప్రయత్నిం చారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులకు వ్యతిరేకంగా కార్యకర్తలు, నాయకులు పోలీసులుడౌన్, డౌన్, పోలీసుల జులుం నశించాలంటూ నినాదాలు చేశారు. తీవ్ర ఉద్రి కత్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనలేక కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెడు తున్నదని ఆరోపించారు. తక్షణమే ఈడి కేసులను ఉపసంహారిం చుకోవాలని డిమాండ్ చేశారు. ఈడి కేసులకు వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు తెలియజేస్తున్నారని వారు తెలిపారు.




పెద్దకర్మ

అనురాగం, ఆప్యాయతలు పంచుతూ
మా ఉన్నతికి అహర్నిశలు కృషి చేస్తూ
అనునిత్యం ప్రజల కోసం
పరితపించిన ప్రజాసేవకులు మీరు.
తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, పాఠశాలలు
దేవాలయాల నిర్మాణాలలో తనవంతు
సహాయం చేసి అందరి మన్ననలను
పొందుతూ ఆపద్భాంధవుడిగా నిలిచిన
మీరు మా మధ్యలేరన్న నిజాన్ని
నమ్మలేకపోతున్నాము. దైవసన్నిధికి చేరిన
మీ ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....
బాధాతప్తహృదయాలతో...

కీ॥శే॥ కొమరగౌని శంకర్ గౌడ్ గారు
మరణం : 08.04.2025

భార్యలు :
కె. దయవతి, కె.లక్ష్మమ్మ

కుమారులు - కోడళ్ళు :
కె. వెంకటేష్ గౌడ్ - మాధవి
కె. సురేష్ గౌడ్ - రజని, రాధిక
కె. గణేష్ గౌడ్ - సుచిత్ర
కె. శ్రీనివాస్ గౌడ్ - భాను, సౌమ్య

కూతుళ్ళు - అల్లుళ్ళు :
వై. హేమలత - కిశోర్ గౌడ్
ఐ. రమ్య - తులసీదాస్ గౌడ్
కె. సుజాత - రాము గౌడ్
డి. వరలక్ష్మి - శ్యామ్ గౌడ్

మనుమలు, మనుమరాళ్ళు, కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు

కార్యస్థలం : తేది.20.04.2025 ఆదివారం మ॥ 12.00 గంటల నుండి మా స్వగృహం
ఇ.నెం.1-66/1, ఖాజాగూడ, కె.యస్.జి.కాలనీ, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా నందు జరుగును.


## ఫ్యాన్సీ నెంబర్ల వేలంలో పోటీ పడ్డ వాహనదారులు

**- రూ.3.కోట్ల71లక్షలు ఆర్జించిన ఖైరతాబాద్ ఆర్టీఏ అధికారులు**

**హైదరాబాద్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో ఫ్యాన్సీ నెంబర్ల వేలం పాట కోసం వాహనదారులు ఎగబడ్డారు. పెద్ద సంఖ్యలో ఈ వేలం పాటలో పాల్గొని తమకు ఇష్టమైన నెంబర్లను దక్కించుకున్నారు. ఫ్యాన్సీ నెంబర్ల వేలం పాట వలన శనివారం ఒక్క రోజే ఖైరతాబాద్ రవాణా శాఖ అధికారులు రూ.3.కోట్ల 71.లక్షల 645ను ఆర్జించారు. టిజి09 ఎఫ్0001 నెంబర్‌ను నందమూరి బాలకృష్ణ రూ.7,75,000లకు, టిజి 09ఎఫ్ 0009నెంబర్‌ను కమలాలయ ప్రైవేటు లిమిటెడ్ రూ.6,70,000లకు, టిజి 09 ఎఫ్ 9999 నెంబర్‌ను ఎకో డిజైనింగ్ స్టుడియో రూ.99,999కు, టిజి09 ఎఫ్0005 నెంబర్‌ను 1,49,999కు జెట్టి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్, టిజి 09 ఎఫ్ 0007నెంబర్‌ను శ్రీనివాస్ నాయుడు 1,37,779కు, టిజి 09ఎఫ్ 0019 నెంబర్‌ను బలగప్ప శివ లింగప్ప రూ.60.వేలకు, టిజి 09 ఎఫ్ 0099 నెంబర్‌ను రూ.4,75,999కు కన్‌క్యాప్ ఎలక్ట్రికల్ ప్రైవేటు లిమిటెడ్‌లు దక్కించుకున్నట్లు జెటిసి రమేష్ వివరించారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారంలో లైన్‌మెన్, ఆర్టీజన్లదే కీలకపాత్ర

**-అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలి**
**-టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ**



సమావేశంలో మాట్లాడుతున్న సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

**హైదరాబాద్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్‌మెన్, ఆర్టిసన్ సిబ్బంది కీలక పాత్ర ఉంటుందని వీరు సంస్థ కు వెన్నెముక లాంటి వారని టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. ఈమేరకు శనివారం సికింద్రాబాద్ హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ సిబ్బంది తో జరిగిన చివరి ఇంటరాక్షన్ సమావేశంలో పాల్గొన్న సీఎండీ వారితో కలిసి భోజనం చేసి అనంతరం సమావేశంలో మాట్లాడారు. ఈ సారి వేసవి కాలంలో అర్బన్ సర్కిల్స్ పరిధిలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ డిమాండ్ భారీగా పెరిగే సూచనలు ఉన్నాయన్నారు. గతేడాది మేలో 4352 మెగావాట్ల గరిష్ట డిమాండ్ రికార్డు అయ్యిందని, ఈ ఏడాది గరిష్ట డిమాండ్ 5000లకు మించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే గ్రేటర్ పరిధిలో అదనంగా డిటిఆర్‌ల ఏర్పాటు, కెపాసిటీ పెంపు లాంటి పనులు చేపట్టామని డిమాండ్ ఎంతగా పెరిగినా తట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సరఫరా లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన భాద్యత క్షేత్ర స్థాయి సిబ్బంది పై ఆధారపడి ఉన్నదన్నారు. వర్షాలు, భారీ గాలులు వంటి అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు గతంలో చాలా సమయం పట్టేదని, కానీ ఇప్పుడు చాలా తక్కువ సమయంలో వాటిని పునరుద్ధరించగలుగుతున్నామన్నారు. అత్యవసర సమయాల్లో క్షేత్ర స్థాయి సిబ్బంది ఫీల్డ్‌లో అందుబాటులో ఉండాలని సూచించారు. సరఫరాలో ఇబ్బంది తలెత్తితే ముందుగా గుర్తొచ్చేది లైన్ మెన్/ ఆర్టిసన్‌లేనని వినియోగదారులతో మాట్లాడేటప్పుడు సిబ్బంది మంచిగా మాట్లాడాలని దేని వలన సరఫరాలో అంతరాయం ఏర్పడిందో వివరంగా చెప్పాలన్నారు. డివిజనల్ అధికారులు తమ పరిధిలోని రెసిడెంట్ వెల్ఫేర్ సంఘాల ప్రతినిధులతో, ఇతర ప్రజా ప్రతినిధులతో తరచుగా సంప్రదించాలని, అలా చేస్తేనే అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు పూర్తి సహకారం అందిస్తారన్నారు.

సీనియర్ అధికారులు తమ కింది స్థాయి సిబ్బందితో మంచిగా వ్యవహరించాలని, సిబ్బందిపై అనవసర వేధింపులకు పాల్పడితే సహించేది లేదన్నారు ఈ సమావేశంలో సంస్థ ఇంచార్జి డైరెక్టర్లు డా నరసింహులు, నంద కుమార్, సాయి బాబా, చీఫ్ ఇంజనీర్, చక్రపాణి, సూపరింటెండింగ్ ఇంజినీర్లు,గోపయ్య,వెంకన్న, డివిజనల్ ఇంజినీర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, ఆర్టిజన్ కార్మికులు దాదాపు 1400 మంది పాల్గొన్నారు.

# కోకాపేట్‌లోని ఇంటిపై రాష్ట్ర మంత్రి వద్ద రూ.55లక్షలు అప్పు చేశాం

**- వడ్డీ, అసలు గాని ఇవ్వనందుకు వారు మా ఇంటిని ఆక్కుపై చేస్తారంట**
**- మా అత్త,మామ,రాజ్‌లు ఇచ్చిన చెక్‌లు బౌన్స్ అయ్యాయి**
**- రాజ్, శేఖర్‌బాషాల నుంచి నాకు ప్రాణహాని ఉంది : లావణ్య**



నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వెళ్తున్న లావణ్య దృశ్యం

**నార్సింగి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కోకాపేట్‌లోని ఇంటిపై ప్రస్తుత తెలంగాణ మంత్రి వద్ద 2021.లో రూ.55.లక్షలు అప్పుగా తీసుకున్నామని లావణ్య మీడియాకు వివరించారు. ఈ అప్పు తీసుకున్న సమయంలో రాజ్ తరుణ్, మా అత్త,మామలకు సంబంధించిన చెక్‌లు ఇవ్వడం జరిగిందని, అవి బౌన్స్ అవ్వడం, ఇటీవల ఈ ఇంటిపై గొడవ జరుగడంతో అప్పు ఇచ్చిన వారు వడ్డీ, అసలు డబ్బులు ఇవ్వడం లేదు, రాజ్ తరుణ్‌కు ఫోన్ చేస్తున్నా స్పందించడం లేదు... కనుక ఇళ్లు మాకు హ్యాండోవర్ చేయాలని, మేము ఆక్కుపాయ్ చేసుకుంటామని నాకు తెలిపారని వివరించింది. వారం రోజులు సమయం అడిగానని, సామాగ్రిని సర్దడం కూడా ప్రారంభించానని వివరించింది. ఇళ్లు నా హ్యాండవర్‌లో ఉన్నప్పుడే ఆక్యుపాయ్ చేసుకుంటామని అప్పిచ్చిన వాళ్లు తెలిపారని లావణ్య పేర్కొంది. అప్పు తీసుకున్నప్పుడు ప్రామిసరీ నోట్లపై రాజ్ సంతకాలు చేశారని, అవన్నీ అధారాలు ఉన్నాయన్నారు. పది సంవత్సరాల క్రితం రూ.కోటి చెల్లించి తీసుకున్న ఇంటికి వడ్డీ ఎంత అవుతుంది? ఇన్నాల్లు నన్ను శారీరకంగా, ఆర్థికంగా వాడుకున్నారని, నా వాట ఏమిటో కోర్టు తేల్చే వరకు ఈ ఇళ్లను రాజ్‌కు దక్కనివ్వనని లావణ్య స్పష్టం చేసింది. రాజ్ తరుణ్ ఇక్కడికి రాకుండా ప్రాపర్టీ కోసం దాగుడు మూతలు ఆడుతున్నాడని, ముఖం చాటేశాడని పేర్కొంది. రాజ్ తరుణ్, శేఖర్‌బాషాలు నన్ను క్షణక్షణం మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, నా పరువు తీయాలని, నన్ను చంపాలని చూస్తున్నారని ఆరోపించింది. వారి నుంచి నాకు ప్రాణహాని ఉందని, నాకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరానని తెలిపింది. ఇన్నాళ్లు నా పిల్లల వలే పెంచుకున్న పెట్స్‌ను నా వెంటే తీసుకెళ్తున్నానని పేర్కొంది. 376కేసును తీసుకు వచ్చి 164.స్టేట్‌మెంట్ ఇస్తున్నారని, దీనిపై శేఖర్‌బాషాపై చర్యలు తీసుకోవాలని కోర్టును ఆశ్రయిస్తానని లావణ్య వివరించింది. ఎన్ని గొడవలు జరిగినా మా అత్తామామలను గౌరవంగానే చూసుకుంటున్నానని, వారిద్దరే వచ్చి ఉంటే ఆప్యాయంగా ఇంట్లోకి తీసుకెళ్లేదానినని, వెంట రౌడీలను తీసుకు వచ్చి ఇంట్లోని సామాగ్రిని, సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, నాపై దాడి చేయడంతో భయపడి వారికి కొంత సమయం ఇంట్లోకి రాకుండా అడ్డుకున్నానని తెలిపిం ది. చీకటి పడడంతో మళ్లీ అత్తా,మామలను ఇం ట్లోకి తీసుకెళ్లానని తెలిపింది. ఇప్పుడు కూడా మా అత్తతో నాకు మంచి బంధం ఉందని వివరించింది.

# మజ్లీస్‌కు కాంగ్రెస్,బిఆర్‌ఎస్ మద్దతు : ఎమ్మెల్యే రాజాసింగ్

**గోషామహల్,ఏఫ్రిల్ 19ప్రభాతవార్త:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌పార్టీలు మజ్లీస్ గెలిపించేందుకుగాను లోపాయి కారి ఒప్పందం చేసుకున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిజెపిశాసనసభ్యులు టి.రాజాసింగ్ ఆరోపించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులుకెటిఆర్‌పై సంచలన ప్రకటన చేశారు. ఎంఐఎంను గెలిపించేందుకు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఓటింగ్‌కు బిఆర్‌ఎస్,కాంగ్రెస్ పార్టీల మధ్య లో పాయికారీ ఒప్పందం కుదిరిందని సంచలన ఆరోపణ చేశారు .భాగ్యనగరంలో బిఆర్‌ఎస్ పార్టీని పాతరేస్తామన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కార్పోరేటర్లు మజ్లీస్‌ను గెలిపిస్తే మీ రాజకీయ భవిష్యత్తుఖతమైనట్లునని హెచ్చరించారు.
-ఒవైసీకి రాజాసింగ్ సవాలు:మజ్లీస్ అధినేత పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీకి గోషామహల్ నియోజకవర్గంబిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ సవా లు విసిరారు. దుమ్ముంటే వక్ఫ్‌బోర్డుకు వ్యతిరేకంగా పెట్టిన బహిరంగ సభలో నిజం చేప్పె ప్రయత్నం చేయాలన్నారు. వక్స్‌బోర్డు భూములను అమ్ముకుంది. కబ్జాచేసింది. ఒవైసి బ్రదర్స్ అని ఆరోపణలు చేశారు. భూములను లీజుకు వచ్చింది కూడా ఒవైసీ బ్రదర్సే అని విమర్శించారు. అప్పుడు దేవుడి భూములు అని గుర్తుకు రాలేదా అని మండి పడ్డారు. కేంద్రం ఆ భూములను కాపాడేందుకే మంచి చట్టాన్నితీసుకు వచ్చింది అని చెప్పారు. వక్స్ బోర్డుకు 9లక్షల 50వేల భూములు ఉన్నాయని వాటిపై వచ్చే ఆదాయం ఏమవుతుందన్నారు. భూముల్లో వ్యవసాయ భూములతో పాటు షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్న భూములు సైతంఉన్నాయని తెలిపారు. ఆ భూములను ఎవరికి అమ్ముకునేందుకు వీలు లేకుండా,తక్కువ ధరకు లీజుకు ఇవ్వకుండాఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చారన్నారు. కాని ఈ నిజాన్ని చెప్పే దమ్ము ఒవైసీకిలేదన్నారు. వక్ఫ్‌బోర్డు బిల్లుపైవ్యతిరేకంగా మాట్లాడటమే ఒవైసీ ఆలోచన అని చెప్పారు. ముస్లీం సమాజం మేలు కోవాలని ఒవైసీని నమ్మవద్దన్నారు. లేదంటే మీరే నష్టపోతారని వ్యాఖ్యానించారు. ఓవైసీ వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా దారుసలేంలోబహిరంగ సభపెట్టి జనాలను రెచ్చగొట్టాలని ప్రయత్నించారని విమర్శించారు. రోడ్లపై ఎన్ని నిరసనలు చేసినాఒకసారి అమలు చేసిన చట్టం మారదని స్పష్టం చేశారు. కేంద్రం ఎవరికి భయపడదన్నారు. వక్ఫ్‌బోర్డు బిల్లులో చేయాల్సిన మార్పుల గుర్తించి ఒవైసీ చర్చించాలని కాని అలా చేయకుండా అయన ఫేమస్ అవ్వడానికే బిల్లును చింపేశారన్నారు. ముస్లీంసోదరులు ఇది గమనించాలని ఎమ్మెల్యే టి.రాజాసింగ్ కోరారు.

# ఒ.యులో కాంట్రాక్ట్ అధ్యాపకుల ఆందోళన




ఒ.యూ పరిపాలనా భవనం ఎదుట నిరవదిక సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

**తార్నాక, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పలువురు వక్తులు డిమాండ్ చేశారు. వర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరవధిక సమ్మెకు దిగారు. సమ్మెలో భాగంగా ఓయూ పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్‌ను రెగ్యులర్ చేయమని ప్రభుత్వానికి వర్సిటీ వీసీ ఉత్తరం రాయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, మూడు శాతం వార్షిక పెరుగుదలతో బేసిక్ + డీఏ+హెచ్‌ఆర్ఏ వేతనం ఇవ్వాలని కోరారు. గత 15 నెలల నుంచి వివిధ సందర్భాలలో ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం, చర్చించడం జరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తీసుకొచ్చిన జీ.ఓ.నెం.21తో తమ ఉద్యోగాలకు అభద్రత ఏర్పడిందని వాపోయారు. దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. తక్షణమే ఆ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు తమకు అనుకూలంగా గట్టిగా వాదించి, ఇప్పుడు మౌనంగా ఉండడం బాధాకరమని అన్నారు. స్వార్థ ప్రయోజనాలతో కొంతమంది అధికారులు తమకు నష్టం చేయాలనే దురుద్దేశంతో ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ, అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, తమ దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరించేందుకు సరియైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయకపోతే యూనివర్సిటీలలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశురామ్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేష్, డాక్టర్ పాండయ్య, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ ఓ కృష్ణయ్య, డాక్టర్ సిహెచ్ వెంకటేష్, డాక్టర్ రాజు, డాక్టర్ సత్యం, డాక్టర్ నీరజ పాల్గొన్నారు.

## 3న నల్లగొండలో ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం




వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిడ్డి సుధాకర్

**సైఫాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మే 3వ తేదీన నల్లగొండ పట్టణంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్య కార్యకర్తల సదస్సు నిర్వహిస్తున్నామని పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సదస్సులో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆప్ పోటీ, పార్టీని బలోపేతం చేసేందుకు పునర్‌నిర్మాణం, రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు సంపూర్ణ రాజకీయ వాతావరణాన్ని సృష్టించేందుకు తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బుర్రా రాములు గౌడ్, ఎండి మజీద్, డా.అన్సారీ, జావీద్ షరీఫ్ పాల్గొన్నారు.

## 21న తెలంగాణ ఉద్యమకారుల ప్లినరీ సమావేశం



ప్లినరీ సమావేశం వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న చీమా శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**సైఫాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల ప్లినరీ సమావేశం ఈ నెల 21వ తేదీన సీతాఫల్‌మండిలోని జిహెచ్ఎంసి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయాలని ఉద్యమ కారులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఈ ప్లినరీకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పటోళ్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒక కమిటీని వేసి ఉద్యమకారులను గుర్తించి, గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని, తెలంగాణ సాంస్కృతిక విభాగంలో 1000 మంది కళాకారులకు ఉద్యోగాలను కల్పించాలని, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలలో 20 శాతం తమకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగాలలో 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మార్వాడీల ఆధిపత్యాన్ని తగ్గించాలని, తెలంగాణ సినిమా, విద్యా పాలసీలను ప్రకటించాలని వారు కోరారు.

## కాలానికి అనుగుణంగా నృత్యంలోనూ మార్పులు

**- ప్రఖ్యాత నర్తకి పద్మభూషణ్ స్వప్నసుందరి**




చిత్రచంద్రిక అభినయ శిక్షణలో కళాకారిణులు, విదుషి స్వప్నసుందరి

**నాంపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా నృత్యంలో కూడా అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని ప్రఖ్యాత నర్తకి, పద్మభూషణ్ విదుషీ స్వప్నసుందరి అన్నారు. నాట్యంలో అభినయం అనేది ఎంతో ముఖ్యం ప్రాధాన్యతను సంతరించుకుందని, నృత్యప్రదర్శన రక్తికట్టాలంటే సామాన్యులు సైతం ఆనందించేరీతిలో అభినయం ఎంతగానో అవసరమని స్పష్టం చేశారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో నిన్నటి నుండి రేపటివరకు 3రోజుల పాటు చైత్రచంద్రిక పేరున జరుగుతున్న నృత్యాభినయ శిక్షణా శిబిరం రెండోరోజు ఔత్సాహికులకు, నృత్యగురువులకు, యువకళాకారులకు స్వప్నసుందరి శిక్షణలో భాగంగా ఆలయ సంప్రదాయ కళాకారిణులలో మౌఖికంగా ప్రచారంలోనున్న అరుదైన జావళికి అభినయం చేసే విధానంలోని మెళకువలు, అభినయ విద్యలో ప్రతీ సాహిత్య పాదానికి పదార్థాభినయం, వాక్యార్థాభినయం, విశేషాభినయం చేసే పద్ధతులను సవివరపరుస్తూ నేర్పించారు. నృత్యగురువులు నిష్టల సుధామాల, మధుమతి కులకర్ణి, డా. ఇందిరాహేమ ఈ అభినయ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ సహకరించారు.

## టిజియస్ఆర్‌టిసి, సెట్విన్ సర్వీస్ సమన్వయ కమిటీ బేటి



భేటీ అయిన అధికారులు

**కంటోన్మెంట్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషను దగ్గర ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ అడిషనల్ డీ.సీ.పీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో టి.జి.యస్.ఆర్.టి.సి, సెట్విన్ సర్వీస్ సమన్వయ కమిటీ బేటి అయ్యారు. ఈ భేటీలో ఆర్‌టీసీ నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, డిప్యూటీ సి.టి.యం. శ్రీనివాస్, డిప్యూటీ ఆర్.ఎం సికింద్రాబాద్, డిప్యూటీ ఆర్.ఎం కూకట్ పల్లి, డిపో మేనేజర్లు కంటోన్మెంట్, రాణిగంజ్ ,ఫలక్నామా మెహదీపట్నం రాజేంద్రనగర్, కూకట్పల్లి, సెట్విన్ సర్వీస్ ఆఫీసర్ నవీన్లు హాజరు అయ్యారు. పోలీస్ అధికారులు ఏసీపీ శంకర్ రాజ్, సిఐ గోపాలపురం, సీఐ మారేడుపల్లి హాజరు పాల్గొన్నారు. ఈ భేటీ లో ట్రాఫిక్ జామ్ కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు.

## తెలంగాణ ఏర్పాటును మోడీ విమర్శించారు

**మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటును సైతం మోడీ విమర్శించారని మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. శనివారం ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ మీడియాతో మాట్లాడారు. గాంధీ కుటుంబాన్ని బండి సంజయ్ డూప్లికేట్ గాంధీలు అనడాన్ని ఖండించారు. రాముడి వేషంలో ఉన్న రావణాసులు బిజెపి వాళ్ళు అన్నారు. దేశ స్వాతంత్రం తెచ్చింది గాంధీ కుటుంబమని, దేశం కోసం ప్రాణాలు ఇచ్చింది గాంధీ కుటుంబమన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక దేశం కోసం పని చేసిందన్నారు. వేల కోట్ల సంపన్న కుటుంబం గాంధీ కుటుంబం అన్నా రు. బిజెపి నేతలు డూప్లికేట్ రామ భక్తులు, కంసుని వారసులు అంటూ మండిపడ్డారు. గాంధీని చంపింది గాడ్సే మీ వాడే కదా అన్నారు. భాగ్యలక్ష్మి గుడిని కాపాడింది తామే అన్నారు. ఎంఐ ఎంతో బిజెపి నేతలు రాత్రుళ్ల ఫోన్లలో మాట్లాడుతారన్నారు. అంబే ద్కర్‌ను అవమానించింది అమిత్‌షా, పాలాభిషేకం చేసేది కిషన్ రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ శివ భక్తుడు అన్ని ఆలయాలకు వెళ్లారని అన్నారు.

# నిమ్స్‌లో విరాళంగా ఆటోమేటిక్ బీపీ టెల్లింగ్ యంత్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:**

పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం బీపీ టెల్లింగ్ యంత్రాలు, ఎయిర్ కూలర్లు, ట్రాలీలను వేం చారిటబుల్ ట్రస్టు సంస్థ చైర్మన్ డాక్టర్ ఐశ్వర్య రెడ్డి విరాళంగా అందించారు. రెండు బీపీ టెల్లింగ్ యంత్రాలు,ఆసుపత్రి సెక్యూరిటీ కార్యాలయం, ఎమర్జెన్సీ బ్లాక్ వద్ద సాంకేతిక పరిజ్ఞానంతో పని చేసే ఆటోమేటిక్ బీపీ టెల్లింగ్ మిషన్ యంత్రాలను ఏర్పాటు చేయించారు. వీటి కోసం ప్రత్యేకంగా చిన్నపాటి గదిని సిద్ధం చేయించి, టెస్టింగ్ సమయంలో రోగి కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయించారు. ఇందులో రోగి చేతిని ఉంచితే ఆటోమేటిక్‌గా.. బీపీ, పల్స్‌తో తేది, సమయంతో రిసిప్ట్ వస్తుంది. ఇది ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.మొత్తం సుమారు 12లక్షల విలువైన వీటితోపాటు పది ఎయిర్ కూలర్లు, ఆసుపత్రికి వస్తువులను తరలించేందుకు వీలుగా 13 ట్రాలీలులను అందించారు. శనివారం ఉదయం నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ,వైద్యులతో కలిసి ఐశ్వర్య రెడ్డి యంత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ బీరప్ప మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేద రోగులను



నిమ్స్‌లో రిబ్బన్ కట్‌చేసి యంత్రాలు, ఎయిర్ కూలర్, ట్రాలీలు అందిస్తున్న వేం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఐశ్వర్య రెడ్డి, చిత్రంలో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తదితరులు

దృష్టిలో ఉంచుకొని సేవా కార్యక్రమాలు చేసినందుకు నిమ్స్ డైరెక్టర్ ఆమెను అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపరిండెంట్స్ డా.వెంకట కృష్ణారెడ్డి, లక్ష్మీ భాస్కర్ , ఆర్ఎంవోలు డా.రీను పూజిత, డా. అయేషా, లక్ష్మీ నారాయణ, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ఔన్నత్యం: జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త**

భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ఔన్నత్యమని, అన్ని మతాలకు, పండుగలకు సమప్రాధాన్యతనిస్తూ వారికి అన్ని సౌకర్యాలను కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ సర్కారేనని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,గ్రేటర్ హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ఏసుక్రీస్తు పునరుద్దాన దినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం పాస్టర్ స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్ నుంచి హైదర్‌నగర్ డివిజన్ ఫెలోషిప్‌వరకు నిర్వహించిన రన్‌ఫర్ జీసస్ ర్యాలీలో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,గ్రేటర్ హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు శాంతి సందేశాన్ని అందించి, ప్రజల పాపములను క్షమించి వాటిని తుడిచివేయటానికి ఏసుక్రీస్తు సిలువపై మరణించి, మరణాన్ని జయించి పునరుద్దానుడై లేచిన సందర్భంగా జరుపుకునే ఈస్టర్ పండుగ క్రైస్తవులకు ప్రత్యేకమైనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించే రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించటం సంతోషదాయకమన్నారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ,శాంతి ,క్షమా గుణాలను అందరూ అనుసరించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏసుపాదం,కేర్ రాజు,కమలాకర్, స్వర్ణలత ,శ్రీనివాస్,కేఆర్‌డీవీ ప్రసాదరావు, సౌందర్యరాజన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



రన్‌ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్, పాస్టర్లు, క్రైస్తవసోదరులు

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం (ఐవిఎఫ్) కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కూకట్‌పల్లి మాధవరం నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువజన విభాగం రాష్ట్ర నాయకులు కాపర్తి నాగరాజు, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలును ప్రత్యేకంగ అభినందిస్తున్నట్లు చెప్పారు. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, కామారెడ్డి రక్తదాతల సమూహం ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. నేటి వరకు 2400 యూనిట్ల రక్తాన్ని అందజేయడం జరిగిందని, ఈ శిబిరాలను విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ బాలు సేవలు



రక్తదాన శిబిరంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

ఎంతగానో అభినందనీయం అని అన్నారు. రక్తదాతలకు ప్రశంస పత్రాలను, పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పార్శి ప్రకాష్, యూత్ అధ్యక్షులు కట్ట రవికుమార్, తెరల శ్రీనివాస్, దొంతుల అన్నయ్య, నాయకులు చంద్రకాంత్, సంజీవ రెడ్డి, లక్ష్మీ హరినాథ్, నారాయణ, రమేష్, నిర్వాహకులు నవీన్, నగేష్, అజిత్, శివకుమార్, ప్రవీణ్, పబ్బ నరేష్, లింగ వేణుగోపాల్, సతీష్, రమాకాంత్, ఐవిఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నరేష్, రామకృష్ణ, సాయి, జమీల్, వెంకటరమణ టెంపుల్ చైర్మెన్ ప్రవీణ్ కుమార్ గుప్తా,ఉప్పల రమేష్ గుప్తా పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల ద్వారానే తెలంగాణ ఏర్పడ్డది : ఎమ్మెల్సీ కోదండరామ్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:**

ప్రజా ఉద్యమాల ద్వారానే తెలంగాణ ఏర్పడ్డదని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం న్యాయమేనని తెలంగాణ శాసనమండలి సభ్యుడు, తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమన్వయ కమిటీ కార్యాచరణ సమావేశం రామగిరి ప్రకాష్, గొల్లపల్లి నాగరాజు ల అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, పివోడబ్ల్యు నాయకురాలు వి.సంధ్య పాల్గొని మాట్లాడారు. .తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం న్యాయమేనని తెలిపారు. సమన్వయ కమిటీ పెట్టిన డిమాండ్లు న్యాయమైనవేనని అన్నారు. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని స్వరాష్ట్ర సాధనకు కారణమైన ఉద్యమకారుల న్యాయమైన కోరికలను పరిష్కరించాల్సిందేనని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. ఒక్కరి తో తెలంగాణ రాలేదని, ప్రజా ఉద్యమం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని అన్నారు.త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో నాటి ఉద్యమ జ్ఞాపకాలను సెలెబ్రెట్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వెంకన్న, ముత్తయ్య యాదవ్, బండి వెంకటేష్, లాలయ్య, బీరకాయల మధుసూదన్, తెలంగాణ జనసమితి నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.ఒకవేళ జూన్ 2వ తారీకు లోపల కమిటీ ప్రకటించకుండా ఉంటే బిక్షటన చేసిన ఉద్యమకారులను ఆదుకుంటామని గొల్లపల్లి నాగరాజు స్పష్టం చేశారు.



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ తదితరులు

# హత్యయత్నం భగ్నం ... ఐదుగురు నిందితుల రిమాండ్

**-రెండు దేశీయ పిస్టోళ్లు, ఐదు రౌండ్ల బుల్లెట్స్, ఆరు మొబైల్ ఫోన్‌లు, ఒక క్వాలిస్ వాహనం సీజ్**

**మెహిదీపట్నం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఓ వ్యక్తిని ప్రత్యర్థి వర్గం మట్టు పెట్టేందుకు కుట్ర పన్నగా సమాచారం అందుకున్న సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, లంగర్ హౌస్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి హత్య కుట్రను భగ్నం చేశారు. సౌత్ వెస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ ఇక్బాల్ సిద్ధికి, సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ అడిషనల్ డిసిపి అందే శ్రీనివాస్ రావు లు శనివారం సౌత్ వెస్ట్ జోన్ డిసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ గా నమోదయ ఉన్నటువంటి హైమద్ అలీ ఖాన్ ను మట్టు పెట్టేందుకు ఏడుగురు సభ్యులు గల ముఠాను సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు లంగర్ హౌస్ పోలీసులు దాడి జరిపి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెలితే అహ్మద్ అలీ ఖాన్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు వ్యాపార లావాదేవీల్లో వచ్చిన మనసు పడదల కారణంగా గతంలో 2020లో ఫయాజుద్దీన్ అనే వ్యక్తిని హత్య చేశాడు. ఈ క్రమంలో హైమాద్ అలీ ఖాన్ పై కక్షగట్టిన లంగర్ హౌస్ పెన్షన్ పురకు చెందిన సయ్యద్ అప్రోచ్ తోపాటు అతని అనుచరులు మమ్మద్ షా ఓవైస్ ( లంగర్ హౌస్ ఇందిరా నగర్ ), సయ్యద్ ఇంతియాజ్ అలీ ( ఎం సి హెచ్ కాలనీ హుమాయున్ నగర్ మెహిదీపట్నం ), మహమ్మద్ అర్బాజ్ ఖాన్ ( ఖాదర్ బాగ్ ఇందిరానగర్ లంగర్ హౌస్), సయ్యద్ ఫిర్దౌస్ ( లంగర్ హౌస్ పెన్షన్ పుర ) లను అదుపులో తీసుకున్నారు. ఈ కేసులో నిధులు ఉన్నటువంటి జాబెర్ తో పాటు మహ్మద్ జమీల్ అలియాస్ జమ్మూ పరారీలో ఉన్నారు. అరెస్ట్ అయిన ఐదు మంది నిందితులను పోలీసులు రిమాండ్ కు తరలించారు. వీరి నుండి రెండు దేశీయ పిస్టోళ్లు, ఐదు రౌండ్ల బుల్లెట్లు, 6 మొబైల్ ఫోన్ లు, ఒక క్వాలిస్ వాహనం( ఏపీ29 ఏయు 28 42 ) ను సీజ్ చేశారు. వీటి విలువ 5 లక్షల 10 వేలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.



సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న సౌత్ వెస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ ఇక్బాల్ సిద్ధికి, సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ అడిషనల్ డిసిపి అందే శ్రీనివాస్ రావు.

## రాజ్యాధికార సాధన కోసం యాదవులంతా ఐక్యంగా ఉద్యమించాలి : ఆర్.కృష్ణయ్య

**సైఫాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** రాజ్యాధికారం సాధన కోసం యాదవులంతా ఐక్యంగా ఉద్యమించి సాధించుకోవాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. యాదవుల్లో ఉన్న శక్తి, యుక్తులను వెలుగులోకి తీసురావాలని ఐక్యంగా ఉండాలని సూచించారు. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్లినరీ సమావేశం శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజకీయంగా ఎదగాలంటే తమ కులస్తులకు మాత్రమే ఓట్లు వేయాలని, పార్టీలను చూసి ఓట్లు వేయరాదని, తద్వారా విద్యా, ఉద్యోగ, ఆర్థిక తదితర రంగాలలో అభివృద్ధి సాధించుకోగలుగుతారని చెప్పారు. స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, మంత్రి వర్గంలో ఒకరికి అవకాశం కల్పించాలని, చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ కేంద్రం పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశానికి పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు యాదవ యుద్ధనౌక అవార్డు గ్రహీత మేకల రాములుయాదవ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో 16 శాతం ఉన్న యాదవులకు యాదవ కార్పొరేషన్‌కు చైర్మన్, డైరెక్టర్లను నియమించి, 5 వేల కోట్లు నిధులు కేటాయించాలని అలాగే గోర్ల, మేకల రాష్ట్ర ఫెడరేషన్‌కు చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని, రాష్ట్ర క్యాబినేట్‌లో ఒకరికి



ప్లినరీ సమావేశంలో అభివాదం తెలుపుతున్న ఆర్.కృష్ణయ్య, మేకల రాములుయాదవ్, తదితరులు

మంత్రి పదవి ఇవ్వాలని, ముగ్గురిని ఎమ్మెల్సీలుగా నియమించాలని, కోకాపేటలోని యాదవ భవన్‌ను వెంటనే ప్రారంభించాలని, జివో నెంబర్లు 559, 1016 ప్రకారం 5 నుంచి 10 ఎకరాల బంజరు భూమిని కేటాయించాలని, రాబోయే 2028-29 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 15 అసెంబ్లీ సీట్లు, 3 ఎంపి స్థానాలను కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు తగినన్ని సీట్లు కేటాయించాలని కోరుతూ ఆయన తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలను సమావేశంలో పాల్గొన్న యాదవులు ఏకగ్రీవంగా అమోదించారు. ఈ సమావేశంలో పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొళ్ళు దేవేందర్‌యాదవ్, మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలియాదవ్ వివిధ యాదవ సంఘాల నేతలు గద్దం శ్రీనివాస్‌యాదవ్, రాజారాంయాదవ్, గుడిగె శ్రీనివాస్‌యాదవ్, చిలుకల శ్రీనివాస్‌యాదవ్, బిసి నాయకులు గుజ్జ కృష్ణ, నంద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను నిలబెట్టడం అభినందనీయం : సురేష్‌గౌడ్




బండ్లగూడ జాగీర్ ఎస్ఎంఆర్‌లో తలసేమియా వ్యాధిగ్రస్థుల కోసం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

**నార్సింగి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను నిలబెట్టడం అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నేత గోకరి సురేష్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో తలసేమియా వ్యాధిగ్రస్థుల కోసం ఆల్‌కాలనీస్ ఫెడ్రేషన్ ప్రతినిధుల సహకారంతో "రక్తదాన శిబిరం"ను ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. వరుసగా 15.సార్లకు పైగా రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం సురేష్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ సాగర్‌గౌడ్, నరేందర్ బాబు మాట్లాడుతూ తలసేమియ వ్యాధి సోకిన వారికి క్రమం తప్పకుండా రక్తమార్పిడి చేస్తుండాలన్నారు. సకాలంలో రక్త మార్పిడి చేయకపోతే వారి ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ వ్యాధి వారసత్వంగా వస్తుందని వివరించారు. ఈ వ్యాధి రక్తంలోని హీమోగ్లోబిన్‌ను తగ్గిస్తుందన్నారు. ఆరోగ్యంగా ఉన్న వారు నిరభ్యంతరంగా రక్తదనం చేయవచ్చని, ఏడాదిలో కనీసం రెండుసార్లు రక్త దానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్థులను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వినయ్‌రెడ్డి, నదీం, సుధాకర్, విజయ్, పద్మనాభన్, రాధాకృష్ణా, శ్రీకాంత్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం: బానుక నర్మద



బానుక నర్మదకు వినతిపత్రం సమర్పిస్తున్న కాలని సంఘం నేతలు

**కంటోన్మెంట్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ వార్డ్ 5 లోని బాలంరాయి హౌసింగ్ సొసైటీ కి సంబంధించిన కాలనీ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ హాజరయ్యారు. ఈ సమావేశం లో భాగంగా ముందుగా కాలనీ వాసులు బానుక నర్మదను ఘనంగా సన్మానించారు.అనంతరం కాలనీ ముఖ్య సమస్యలపై చర్చించారు. మంచి నీటి పైప్ లైన్ లీకేజీ, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, రోడ్డు నిర్మాణం పనులు. వీధి దీపాలతో పాటు కొత్త స్తంభాలు వేయించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ రాబోయే 15 రోజులోనే ఈ సమస్యలనీటికి పరిష్కారం చూపే విధంగా కంటోన్మెంట్ బోర్డ్ మీటింగ్ లో చర్చించి, స్థానిక పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లే వారి సహకారంతో కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, పి.రాజా కిశోర్, ఉదయచంద్, రామ రా వు, మధుసూదన్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి, శ్రీధర్ రావు, అనిరుధ్, రాజేష్ గోయల్,మహదేవ్,రమేష్,సుదర్శన్,సురేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

## నవ యుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం

**-రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా**



పాల్గొన్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

**చిక్కడపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** నాడు సమాజం లో ఎన్నో ఆంధ విశ్వాసాలు నమ్మకాలు అలుముకున్న సమయం లో కందుకూరి వీరేశలింగం సామాజిక రుగ్మతలను సంస్కరించేందుకు ఉద్యమించారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. నవ యుగ వైతాళికుడుగా కీర్తి పొందారని అయన చెప్పారు. శుక్రవారం సాయంత్రం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగిన ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా కందుకూరి వీరేశలింగం యాది లో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ బాల్యం లో వివాహం వల్ల ఎందరో యువతులు చిన్న వయస్సులో వైధవ్యం పొందారు అని వారికి మళ్ళీ పెళ్లి చేయాలని ఉద్యమించిన గొప్ప అభ్యుదయ వాది కందుకూరి అన్నారు హిత కారిణి పత్రికను ఆరంభించి ప్రజా చైతన్యానికి దారి చూపిన కందుకూరి నాటక కర్తగా వ్యాస కర్త గా కూడా ప్రసిద్ధుడు అన్నారు. విశ్వ సాహితి అధ్యక్షుడు డాక్టర్ బి జయరాములు మాట్లాడుతూ తొలి తెలుగు నాటక రచయిత కందుకూరి అని అందువల్లనే అయన జయంతి 16 ఏప్రిల్ తెలుగు రంగస్థల దినోత్సవం గా గుర్తింపు పొందినదని చెప్పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై గాయని శ్రీమణి, భమిడిపాటి ఉష పాల్గొన్నారు.

## బాలు అగ్నివేష్ రచించిన సూక్షజీవి కవితల సంపుటి



బాలు అగ్నివేష్ రచించిన సూక్షజీవి కవితల సంపుటిని ఆవిష్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** బాలు అగ్నివేష్ రచించిన సూక్షజీవి కవితల సంపుటి ఆవిష్కరణ సభ శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఎన్నెలపిట్ట ప్రచురణ సంస్థ ఆధ్వర్యంలో యువ రచయిత బాలు అగ్నివేష్ రచించిన సూక్షజీవిఖి కవితల సంపుటిని. బాలు తల్లిదండ్రులు శంకర్, లతలు ఆవిష్కరించారు. పుస్తకావిష్కరణ సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ కవి యాకూబు మాట్లాడుతూ కవిత్వం మనిషిని ఉన్నతీకరిస్తుందని, యువతరం కవిత్వంలోకి రావడం ఆశాజనకమని అన్నారు. సమాజంలో నెలకొని ఉన్న అసమానతలు ఈ కవితల్లో చోటు చేసుకున్నాయని కితాబిచ్చారు. యువత సమాజాన్ని పట్టించుకోవడం లేదనే అపవాదును ఈ పుస్తకం పూర్వపక్షం చేస్తుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన నరేష్ కుమార్ సూఫీ మాట్లాడుతూ "చిన్న వయసులో గొప్ప కవిత్వాన్ని అలతి పదాలతో బాలు రాశాడు. మన చుట్టూ ఉండే అనేక సమస్యల దగ్గర నుండి గాజా వరకు విస్తృతంగా రాశాడు." అని చెప్పారు.ఈ సభలో వక్తలు రోజారాణి, వేణు మాట్లాడుతూ "ఈ కవితలు వాస్తవికతకు నిలువుటద్దం" అన్నారు.

# కారు, బైక్‌లు జాగ్రత్త..!

**న-క్యాస్ట్రోల్ ఇంజిన్ ఆయిల్ లేబుల్స్ అంటించి**

**అమ్ముతున్న 710 లీటర్ల నకిలీ ఇంజిన్ అయిల్ పట్టివేత**

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** నగరంలో కారు, బైక్ ఉన్నోళ్లు జాగ్రత్త..నకిలీ ఇంజిన్ ఆయిల్స్‌తో మోసం చేస్తున్నారు..! గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు ఇంటికో కారు, రెండు మూడు బైక్‌లు ఉన్నోళ్లు చాలామందే ఉన్నారు. బైక్ అయినా కార్ అయినా ఎక్కువ కాలం నడవాలంటే ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించటం తప్పనిసరి. ప్రాబ్లమ్ ఏదీ లేకపోయినా ఇంజిన్ ఆయిల్ మాత్రం ఎప్పటికప్పుడు చేంజ్ చేస్తూనే ఉండాలన్నది అందరికి తెలిసిన విషయమే. అయితే, అదే ఇంజిన్ ఆయిల్ నకిలీ అయితే.. మన కార్, బైక్ పరిస్థితి ఏంటి.. అవును నగరంలో బయటపడ్డ ఈ నకిలీ ఇంజిన్ ఆయిల్ బాగోతం గురించి తెలిస్తే బయట షాపుల్లో ఇంజిన్ ఆయిల్ కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచి స్తారు. శనివారం నకిలీ ఇంజిన్ ఆయిల్ దందా గుట్టురట్టు చేశారు టాస్క్ ఫోర్స్ పోలీసు లు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. క్యాస్ట్రోల్ ఇంజిన్ ఆయిల్ పేరుతో నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు పోలీసులు. నూర్‌ఖాన్ అనే వ్యక్తి నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారు చేసి క్యాస్ట్రోల్ ఇంజిన్ ఆయిల్ లేబుల్స్ అంటించి అమ్ముతున్నట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు.పక్కా సమాచారంతో దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు రూ.3 లక్షల రూపాయల విలువచేసే 710 లీటర్ల నకిలీ ఆయిల్ సీజ్ చేసినట్లు తెలిపారు.మరి ఇంజిన్ ఆయిల్ చేంజ్ చేసేం దుకు ఆథరైజ్డ్ డీలర్ దగ్గరికి వెళ్ళడానికి బద్ధకించి దగ్గర్లోని షాపులో ఇంజిన్ ఆయిల్ చేంజ్ చేసేటోళ్లు ఇకనైనా జాగ్రత్త పడండి. ఎందుకైనా మంచిది మీ వెహికల్‌కి వాడిన ఇంజిన్ ఆయిల్ నకిలీదో, ఒరిజినలో ఒకసారి చెక్ చేసుకోండి.

## మధ్యవర్తిగా వచ్చిన వ్యక్తిపై దాడి

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త**

దంపతుల గొడవపై మధ్యవర్తిత్వం వహించడానికి వచ్చిన వ్యక్తిని భర్త, స్నేహితులతో కలిసి చితకబాదారు. బట్టలూడదీసి అతనిపై దాడి చేశారు. దాన్ని వీడియో తీసి అతడి స్నేహితులకు పోస్ట్ చేయడంతో వైరలైంది. పేట్బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ కె. విజయవర్ధన్ వివరాల ప్రకారం.. మేడ్చల్ మండలం గుండ్లపోచం పల్లికి చెందిన గడ్డం కిరణ్యాదవ్కు తన భార్య వినీతతో విభేదాలున్నాయి. విడాకులకు ఆమె సికింద్రాబాద్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించింది. గౌలిగూడకు చెందిన తరుణ్కు కుటుంబ స్నేహితురాలు అనిషా సోదరి వినీత. విడాకుల పత్రంపై సంతకం చేయవద్దని చెప్పాలని అనిషా సూచన మేరకు తరుణ్ గతనెల 26న అర్ధరాత్రి కిరణ్యాదవ్ ఇంటికి వచ్చాడు. మాట్లాడి వెళ్తున్న సమయంలో కిరణ్యాదవ్ స్నేహితులు ఐదురుగు వచ్చారు. వారంతా తరుణ్ను అడ్డుకున్నారు. అతడి బట్టలు ఊడదీసి కులం పేరుతో దూషిస్తూ అక్కడ ఉన్న చెట్ల మట్టలు, కర్రలతో దాడి చేశారు. దాన్ని వీడియో తీశారు. బాధితుడు కాచిగూడ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. నిందితులు ఆ వీడియోను తరుణ్ స్నేహితులకు పంపారు. బాధితుడు ఈనెల 13న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదైంది

## వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు చోరీ

**మారేడ్‌పల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఇంట్లో ఉన్న ఓ మహిళ వృద్ధురాలిని మాటలతో మభ్యపెట్టి మెడలో ఉన్న ఐదు తులాల బంగారు గొలుసు బలవంతంగా లాక్కెళ్ళిన సంఘటన మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బిపిఎల్ కాలనీలో తమ సొంత ఇంట్లో గ్రౌండ్ ఫ్లోర్లో నివాసం ఉంటున్న బాలమణి( 65) సంవత్సరాల వృద్ధురాలు. తమ సొంత ఇంటి షటర్ కాళీ ఉండడంతో టులెట్ బోర్డ్ పెట్టింది. గుర్తుతెలియని (35) సంవత్సరాల వయసు గల ఓ వ్యక్తి ఫైన్ ద్విచక్ర వాహనంపై శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో వచ్చాడు. ఖాళీగా ఉన్న షట్టర్ ఎంతకు కిరాయికి ఇస్తావ్.. అంటూ.. మాటలతో మభ్యపెట్టి ఇంట్లో 20 నిమిషాల పాటు ఆ వృద్ధురాలు తో మాట్లాడుతూ కూర్చున్నాడు. త్రాగడానికి మంచి నీళ్లు ఇవ్వండి అమ్మ అంటూ చెప్పాడు. దీంతో ఆ వృద్ధురాలు మరో గదిలో మంచినీరు తీసుకు రావడానికి వెళుతుండగా వెనుక నుండి వెళ్లి ఆమె మెడలోని బంగారు గొలుసు బలవంతంగా లాక్కెళ్ళాడు. ఫిర్యాదు అందుకున్న మారేడుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పార్ధివాడ బస్తీలో సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



బస్తీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**వనస్థలిపురం. ఏప్రిల్.19.ప్రభాతవార్త :** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పార్ధివాడా(పిట్టలబస్తి) బస్తీవాసుల కోరిక మేరకు బస్తిలో పర్యటించారు.ఈ సందర్భంగా బస్తివాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి కి వివరించారు.ముఖ్యంగా డ్రైనేజీ సమస్యల కారణంగా చిన్నపాటి వర్షానికి డ్రైనేజీ పొంగిపొర్లుతున్నాయి అని అన్నారు.అలాగే రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి మీ యొక్క కాలనీ డ్రైనేజీ విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. పక్కన ఫ్లై ఓవర్ నుంచి తీసుకొనిపోయి పక్కన ఉన్న కృష్ణ నగర్ పక్కన ఉన్న డ్రైన్స్ దగ్గర కలపడం జరుగుతుంది అని తెలిపారు.అనంతరం రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్,పార్ధివాడ కాలనీ అధ్యక్షులు శక్తి కిషోర్, బబ్లూ,అజయ్,రాజ్ కిరణ్,మహేష్,లోకేష్,ఊర్వశి పాల్గొన్నారు.

## శ్రీరంగాపురం కాలనీలో రోడ్డు సమస్యకు పరిష్కారం చూపిన హైడ్రా అధికారులు



**తుర్కయంజల్ ఏప్రిల్ 19(ప్రభాతవార్త):** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 23వ వార్డు శ్రీ రంగాపురం కాలనీ రోడ్డు కి అడ్డుగా ప్రైవేటు వ్యక్తులు అడ్డుగోడగ చుట్టూ ప్రీకాస్ట్ ( వాల్ గోడలు కట్టి చాలా రెండు సంవత్సరాలు కావస్తుంది అక్కడ చుట్టు ప్రక్కల కాలనీలు దాదాపు 6 కాలనీలు ఉంటాయి స్కూల్ బస్సులు, బైకులు, ఆటోలు, లారీలు రాకపోకలకు వీలు లేకుండా చేశారు కొన్ని సంవత్సరాలుగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అందుకు జెఎసి అఖిల పక్షం నాయకుల మరియు ముచ్చమమ్మ హైడ్రా కు ఫిర్యాదు చేయగా హైడ్రా ద్వారా అడ్డుగోడలను తీయించారు.వివిధ పార్టీల నాయకులు అఖిలపక్షం నాయకులు హైడ్రా కమిషనర్ కి ప్రజలతరూపున కృతజ్ఞతలు తెలియజేస్తూ వెంటనే సిసి రోడ్లను వేయించి శాశ్వత పరిష్కారం చేయాలని మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వాని కోరారు.

## బోడుప్పల్లో సిట్విన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం



**బోడుప్పల్ ,ఏప్రిల్19 ప్రభాతవార్త :** బోడుప్పల్ నగరపాలక సంస్థ 1వ డివిజన్ పరిధిలోని సెట్విన్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్ , సీసా వెంకటేష్ గౌడ్, బ్నిగి జంగయ్య యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు కొత్త ప్రభాకర్ గౌడ్, కొత్త కిషోర్ గౌడ్, కుర్రి శివశంకర్ చెంగిచెర్ల పాత గ్రామ పంచాయతీ బిల్డింగ్లో సెట్విన్ డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ ప్రారంభించారు. ఈ సెంటర్లో మూడు నెలల ట్రైనింగ్. కంప్యూటర్ కోర్సులు, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, మగ్గం వర్క్స్, కుట్టు మిషన్ ట్రైనింగ్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటిషన్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు ట్రైనింగ్ ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సీసా వెంకటేష్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, సింగిరెడ్డి పద్మా రెడ్డి, భూక్య సుమన్ నాయక్ మాజీ వార్డు సభ్యులు కొత్త ప్రభాకర్ గౌడ్, కొత్త కిషోర్ గౌడ్ , కుర్రి శివశంకర్ మహిళా అధ్యక్షురాలు సమతా యాదవ్, ఇంచార్జ్ సహజాన్ సుల్తానా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి

**-టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్**

**మలక్ పేట ,ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని టి పి సి సి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకలేకర్ లక్ష్మీలు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథన్ తదితరులతో వారు భేటి అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాల గురించి చర్చించారు. గ్రేటర్ పరిధిలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వారికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మలక్ పేట్ నియోజకవర్గంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచి సంక్షేమ పథకాలు వారికి అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బద్దం సుఖేందర్ రెడ్డి



బద్దం సుఖేందర్ రెడ్డి తదితరులను సన్మానిస్తున్న దృశ్యం

**మలక్ పేట,ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ముసారాంబాగ్ కు చెందిన న్యాయవాది బద్దం సుఖేందర్ రెడ్డి ఎన్నిక కావడంతో పలువురు ఆయన నివాసానికి విచ్చేసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాలకు న్యాయం అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.



కురుమ సంఘం విద్యార్థులకు ఎఐ శిక్షణ తరగతుల ప్రారంభిస్తున్న ఐపిఎస్ అధికారి రాహుల్ హెగ్డె, డిప్యూటీ కలెక్టర్ బుగ్గ జయమ్మ, కె.రవికుమార్ తదితరులు

# బి.యన్.రెడ్డి నగర్ అభివృద్ధి పై చర్చకు సిద్ధమా : బిజెపి

**-కార్పొరేటర్ పై అసత్యపు ఆరోపణలు తగవు**

**వనస్థలిపురం. ఏప్రిల్.19.ప్రభాతవార్త :** బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని రాచకాలువ పై ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు బి.ఆర్.ఎస్.ప్రభుత్వ హయాంలో నే జరిగాయని, అప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యే గా ఉన్న దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బి.యన్.రెడ్డి. నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి లు విమర్శించారు. కార్పొరేటర్ లచ్చిరెడ్డి పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అసత్యపు ఆరోపణలు ఖండిస్తూ శనివారం సచివాలయ నగర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలకు దిగుతూ తన స్థాయిని మరింత దిగజార్చుకుంటున్నదని విమర్శించారు. శివారు కాలనీలకు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని తాము విశ్వ ప్రయత్నం చేస్తుంటే ,తనకు క్రెడిట్ దక్కదేమోనని ఎమ్మెల్యే, తన అనుచరులు రాచకాలువ డ్రామాను తెరపైకి తెచ్చి,ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారన్నారు.తాను రాచకాలువపై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తే, ఎమ్మెల్యే కూల్చివేహించవచ్చు కదా అని ప్రశ్నించారు.మరోసారి వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు.

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గ్రేటర్లోనే నెంబర్ 1 కబ్జాకోరు**
**: మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి**

గ్రేటర్ హైదరాబాద్ లోనే ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నెంబర్ 1 కబ్జాకోరు అని బి.జె.పి. జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆరోపించారు. ఎల్.బి.నగర్ లోని 11 డివిజన్లలో ఎమ్మెల్యే చేసిన కబ్జాలు కనిపిస్తాయని, నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.క్రిస్టల్ విల్లాస్ గుండా రాచకాలువ వెళ్తుంటే,ఎమ్మెల్యే ఎందుకు ఆపలేదని ప్రశ్నించారు. 118 జి.ఓ.తో కాలనీవాసులను మోసం చేశాడని ఆరోపించారు. నియోజకవర్గం లో రౌడీలు వెంట లేకుండా తిరగలేని పరిస్థి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దని బి.జె.పి.ఫ్లోర్ లీడర్ వంగా మధు సూదన్ రెడ్డి,కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి లు విమర్శించారు. తన పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు కార్పొరేటర్ల హక్కులను కాలరాశాడు అని ఆరోపించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కళ్లెం నవ జీవన్ రెడ్డి,ప్రేమ్ మహేందర్ రెడ్డి,పవన్, నాయకులు ,వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో బి.జె.పి.నాయకులు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం నియోజవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ ప్రభుత్వ పాఠశాలలో క్యూబ్ ఫర్ ఫౌండేషన్ చైర్మన్ కందాల కుషాల్ రెడ్డి, కందాల గోవర్ధన్ రెడ్డి సహకారంతో నాలుగు లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన కిచెన్ షెడ్, డయాస్ షెడ్ లను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామనీ అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించాలన్నారు. మండల ఎడ్యుకేషన్ అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జగదీశ్వర్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతి బాయి, ఉపాధ్యాయులు రాజు, గోపాల్ రెడ్డి, చంద్ర మోహన్, ఉమామహేశ్వరి, విజయకుమార్, గణేష్, అమర సింగ్, లక్ష్మణ్, నాయకులు ధనరాజ్ గౌడ్, వంగేటి గోపాల్ రెడ్డి, భూపతి గల్ల మహిపాల్, సందీప్ గౌడ్, మున్సిపల్ జవాన్ నాగేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## వక్ఫ్‌బోర్డు బిల్లు రాష్ట్రంలో అమలు చేయాలి : ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**రామంతాపూర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిన వక్ఫ్ బోర్డు బిల్లును రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతూ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం రామంతాపూర్లో భారీ ర్యాలీ నిర్వహించారు. రామంతాపూర్ శివాజీ విగ్రహం నుంచి మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిన వక్ఫ్‌బోర్డు బిల్లు రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు దీనిపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ముస్లిం పెద్దలు, పేదలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేద ముస్లింల రక్షణ కోసమే కేంద్ర ప్రభుత్వం బిల్లు తెచ్చిందని, బిల్లు దుర్వినియోగం కాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం బిల్లు ఉపయోగపడుతుందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కొందరు దుర్వినియోగం చేస్తున్నారని, నగరంలోని అనేక ప్రాంతాల్లో ఆస్తులు ఉన్నాయని, వీటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజల కోసం ఉపయోగిస్తామన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. ప్రధాని మోడీ తెచ్చిన బిల్లుకు దేశవ్యాప్తంగా మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, డివిజన్ అధ్యక్షుడు సంతోష్‌గుప్త, అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, బిజెపి సీనియర్ నేతలు, మహిళా మోర్చ నేతలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డు బిల్లు అమలు చేయాలని ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, శ్రీవాణి తదితరులు

## బెంగాల్‌లో హిందులపై దాడులను అరికట్టడంతో మమతా బెనర్జీ ప్రభుత్వం నిర్లక్ష్యం: బిజెపి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అక్కడి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అరికట్టాలని రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ ముత్తంగి కరుణానిధి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్-2 బిజెపి అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. బెంగాల్‌లో హిందువులకు జరుగుతున్న దాడులకు నిరసనగా బిజెవైఎం ఆధ్వర్యంలో మీర్‌పేట్ చౌరస్తా సమీపంలో అక్కడి ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా హాజరైన కరుణానిధి, ముఖేష్‌లు బిజెపి, బిజెవైఎం నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో వారు మాట్లాడుతూ దేశంలో ఉన్నప్పటికీ బెంగాల్ హిందువులు మాత్రం పరాయి దేశంలో బ్రతుకుతున్నట్లుగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రోజు రోజుకీ బెంగాల్‌లో హిందువులపై దాడులు పెరగడం అక్కడి ప్రజల్లో భయాందోళనలు పెరుగుతున్నాయని వారన్నారు. దాడులను నిరోధించి హిందువులకు రక్షణ కల్పించడం అక్కడి ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. కాగా ధర్నా చేస్తున్న బిజెపి, బిజెవైఎం నాయకులను మీర్‌పేట్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఆ తర్వాత అందరినీ వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నేత కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, విక్కీ సాగర్, రాఘవేందర్, దాస్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాజేష్, రఘు, కిశోర్, ప్రదీప్, శశి తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ మెయిన్ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న బిజెపి అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్ తదితరులు

## బెంగాల్‌లో రాష్ట్రపతిపాలన విధించాలి : విహెచ్‌పి



బెంగాల్‌లో హిందువులపై దాడులకు నిరసనగా ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బేతి, మార్నెని పణీందర్, విశ్వహిందూ పరిషత్ నేతలు

**ఉప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఉప్పల్‌లో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర సహ కార్యదర్శి తోట భానుప్రసాద్ మాట్లాడుతూ హిందువులపై దాడులు చేస్తున్న జీహాదీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బెంగాల్ లో రాష్ట్రపతిపాలన విధించాలని డిమాండ్ చేశారు. బెంగాల్ లో హిందువులపై అకారణంగా దాడులు చేస్తున్నారని, శాంతిభద్రతలు కాపాడడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. దీనిపై ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, మహేష్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్, యు.బల్వంతాచారి, గోనె శ్రీకాంత్, కాటేపల్లి రవీందర్‌రెడ్డి, పంజాల శ్రవణ్‌గౌడ్, గొరిగె వెంకటేష్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, బి.శ్రీనివాస్, దువ్వాల రమేష్, మద్దేల పద్మ, అనిత, భాస్కర్‌రెడ్డి, ప్రకాష్, సందీప్, వెంకట్, వినయ్ తదితరులు ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మహంకాళి విభాగ్ సంఘటన్ కార్యదర్శి నాగమల్ల శ్రీనివాస్, విభాగ్ సహ కార్యదర్శి రాఘవేందర్, జిల్లా అధ్యక్షుడు మక్తా నాగ రమేష్, జిల్లా భజరంగ్‌దళ్ సంయోజక్ సునీల్‌నాయక్, జిల్లా సహ సంయోజక్ అరవింద్, దుర్గావాహిని జిల్లా సంయోజక్ కృష్ణవేణి, మేడిపల్లి ప్రఖండ అధ్యక్షుడు ప్రభాకర్, పలువురు భజరంగ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడితో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నేతల బేటి



పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో బేటి అయిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఎం.పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందజేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశించినట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం కాంగ్రెస్ పార్టీ నేతలు తోటకూర వజ్రేష్‌యాదవ్, కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులతో కలిసి పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ తో బేటి అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నియోకవర్గంలో చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి పిసిసి చీఫ్‌కు వివరించినట్లు తెలిపారు. సన్నబియ్యం పథకం అమలు, రాజ్యాంగ పరిరక్షణ ప్రదర్శనల గురించి వివరించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాల చేస్తున్న ఆరోపణల విషయంలో తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

### స్లాట్ విధానం రద్దు చేయాలని దస్తావేజులేఖరుల ధర్నా

**ఉప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** స్లాట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద దస్తావేజులేఖరులు బంద్ పాటించారు. ఇందులో భాగంగా శనివారం ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పలువురు ఆందోళన నిర్వహించారు.

## నిబంధనలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారిద్దాం

**-మలక్ పేట ఫైర్ ఆఫీసర్ అంజిరెడ్డి**



అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పిస్తున్న మలక్ పేట ఫైర్ ఆఫీసర్ అంజిరెడ్డి

**మలక్ పేట ,ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** నిబంధనలను పాటించి అగ్నిప్రమాదాలనం నివారిద్దామని మలక్ పేట ఫైర్ ఆఫీసర్ అంజిరెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మలక్ పేట ఆసుపత్రిలో మలక్ పేట ఫైర్ ఆఫీసర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలను అరికట్టడానికి ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, పెట్రోల్ పంపులు ,హోటల్లు తదితర ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే 101 కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. షాపింగ్ మాల్స్, పాఠశాలలు, ఆసుపత్రులు తదితర ప్రాంతాలలో ఫైర్ అలారం, ఫైర్ స్మోక్ డిటెక్టర్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావర్కర్‌లో సీసీ రోడ్డు వేయించాలి



కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సావర్కర్ నగర్

**నాచారం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** సావర్కర్‌నగర్ లో భూగర్భ నిర్మాణం తర్వాత రోడ్డు పూర్తిగా గుంతలమయమైందని కొత్త సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సావర్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి వారి నివాసంలో శనివారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా నాచారం చౌరస్తా పై ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల డ్రైనేజీ నీళ్లు సావర్కర్ నగర్ కు వస్తున్నాయని ఈ సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. అందుకు కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి నెల లోపల పరిష్కరిస్తామని అలాగే సవర్కర్ నగర్ లో కొత్త సిమెంట్ రోడ్డు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, లక్ష్మారెడ్డి, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి,గణపతి శిఖర మహోత్సవాలకు ఎంపి ఈటలకు ఆహ్వానం



ఎంపి ఈటలకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్‌రావు తధితరులు

**నాచారం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** నాచారం రాఘవేంద్రనగర్ లో ఉన్న శ్రీ సాయిబాబా దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీఅభయ ఆంజనేయస్వామి, శ్రీగణపతి శిఖరము, యంత్రస్థాపన, రత్నా స్నానం, నవగ్రహములు, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వంటి కార్యక్రమాలను త్వరలో నిర్వహించబోతున్నారు. ఇందులో బాగంగా మేడ్చల్ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను ఆహ్వానించి జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మేడ్చల్ అర్బన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగరావు, దామోదర్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి తదితరులు ఎంపి ఇటలను సన్మానించారు.

## ప్రజాపాలనలో ప్రజల వద్దకే అధికారులు : సాయి కిరణ్ గౌడ్



ఓపెన్ నాలల సమస్యను జీహెచ్‌ఎంసీ అధికారులకు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**నాచారం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నారని డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్లాపూర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు కాలనీలో అధికారులతో కలిసి స్థానిక సమస్యలతో కలిసి పర్యటించారు. జీహెచ్‌ఎంసీ కాప్రా సర్కిల్ ఈఈ నాగేందర్, ఏఈ. ప్రవంతి, మల్లాపూర్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ 2 లో ఓపెన్ నాలాను పై బాక్స్ డ్రెన్, సీసీ రోడ్లను వేయాలని కాలనీ వాసులు వారిని కోరారు. ఈ కార్యక్రమం లో కోయగూర బాలరాజ్, మనోహర్, రాంపల్లి సాయి, గుడిసె సాయి, గడ్డం వినేష్ యాదవ్, విజయ్, అల్తాఫ్, మహేష్, సురేందర్, ప్రకాష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

### ఈడి ఆఫీస్ ముట్టడికి వెళ్ళిన యూత్ కాంగ్రెస్ నేతల అరెస్టు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఎఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై నేషనల్ హెరాల్డ్ కేసులో అన్యాయంగా ఛార్జిషీటు దాఖలు చేయడాన్ని నిరసిస్తూ అఖిల భారత యువజన కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు నగరంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఇడి ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళిన మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్టు చేసి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకుడు సామ వరుణ్‌రెడ్డి, వల్లపు సుభాన్ యాదవ్, గొల్లూరి రాజు, నర్సింగ్, సుధాకర్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి

**-దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌చౌక్ వద్ద నిరసన ప్రదర్శన**



నిరసనలో పాల్గొన్న శశిధర్, వివేకానంద, ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్లో ముష్కర మూకలు హిందువులపై దాడులు చేసి చంపడం దారుణమని, కేంద్ర ప్రభుత్వం వెంటనే అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలని విహెచ్‌పి జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, వివేకానంద జిల్లా అధ్యక్షులు పురుషోత్తమ్ రెడ్డి డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడులను ఖండిస్తూ శనివారం దిల్ సుఖ్ నగర్ రహదారిపై విహెచ్‌పి, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి మమతాబెనర్జీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు నవరణ బిల్లుకు వ్యతిరేకంగా కొందరూ ముష్కర మూకలు హిందువులపై దాడులు చేసి చంపారని, ఆస్తులను ధ్వంసం చేసి లూటీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వందలాది మంది హిందువులు ఇండ్లను ఖాళీ చేసి పోయారన్నారు. మమతా బెనర్జీ హిందువులకు రక్షణ కల్పించలేకపోతున్నారని, ఓటు బ్యాంక్ కోసం దేశ భద్రతకే ఆటంకంగా మారిందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించి హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌మాహేశ్వర్‌రెడ్డి, శ్రీవాణి, కార్పొరేటర్ రంగా నర్సింహగుప్త, బీజేపీ నాయకులు దాసరి జయప్రకాష్, ఏనుగు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో గావ్ చలో బస్తీ చలో



జెండా ఆవిష్కరణ చేస్తున్న సామ రంగారెడ్డి

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా అర్బన్ పార్టీ ఆదేశాల మేరకు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ ఆదేశాల మేరకు బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల సందర్భంగా నాగోల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పంగ శ్రీకాంత్ అధ్యక్షతన గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, గావ్ ఛలో బస్తీ చలో డివిజన్ ఇంచార్జ్ బండారి భాస్కర్ పాల్గొని సర్వే నంబర్ 58లోని ఆంజనేయస్వామి దేవాలయం పరిసరాలను శుభ్రం చేశారు. బస్తీలో పర్యటించి బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు. 40 ఏళ్లుగా బిజెపి పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులను శాలువాతో సత్కరించారు. బస్తీ వాసులతో కలిసి సహ బంతి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దప్పు రాజు, శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్ పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయ పునః నిర్మాణానికి భూమి పూజ



బీరప్పగడ్డలో నల్ల పోచమ్మ ఆలయానికి భూమి పూజ చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ఉప్పల్ బీరప్పగడ్డలోని బొమ్మల బస్తీలో నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి శనివారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. భక్తులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కన్నయ్య పంతులు, స్థానిక నేతలు బొమ్మల శ్రీరాములు, సుధాకర్, బిఆర్ఎస్ పార్టీ నేతలు కొక్కొండ జగన్, ఎం.శ్రీనివాస్‌యాదవ్, బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, శ్రీను, గణేష్, శ్యామ్, బస్తీవాసులు జంగయ్య, కృష్ణ, శ్రవణ్, రవికుమార్, సురేష్, జగదీష్, నర్సమ్మ, హంసమ్మ, జయమ్మ, సమంత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి బండి పార్థసారథిరెడ్డికి పీఠాధిపతి ఆశీర్వచనం



రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డిని సన్మానించిన ద్వారకామాయి సాయిబాబా పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

**సరూర్‌నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుడు, టిటిడి పాలకమండలి మాజీ మెంబర్, హెటిరో గ్రూపు సంస్థల చైర్మన్ డాక్టర్ బండి పార్థ సారథిరెడ్డిని శనివారం మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్ శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠాధిపతి, దత్త సిద్ధాంత ఆదికర్త పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ కలిసారు. ఈ సందర్భంగా పార్థసారథిరెడ్డిని స్వామీజీ శాలువాతో సన్మానించి తుల్జా భవానీ మాత రక్ష కట్టి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. అనంతరం ఈ నెల 23న తమ పీఠంలో ఆ తర్వాత 24, 25 తేదీల్లో జరిగే శుభ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఠం మాతాజీ మల్లాది విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ పిఎస్‌లో అంజన్‌కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్‌లపై ఫిర్యాదు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి, తెలంగాణ బిజెపి అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సికింద్రాబాద్ మాజీ ఎంపి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మందడి అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లపై మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో బిజెవైఎం నాయకులు ఫిర్యాదు చేశారు. కిషన్‌రెడ్డిపై కాంగ్రెస్ నేతల అనుచిత వ్యాఖ్యలను ఖండించిన వారు శనివారం మీర్‌పేట్ పిఎస్‌లో ఇన్స్‌పెక్టర్ కీసర నాగరాజుకు ఫిర్యాదును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు చింతల రాఘవేందర్ ముదిరాజ్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు ప్రదీప్, జిల్లా పార్టీ కౌన్సిల్ మెంబర్ ముత్తంగి కరుణానిధి, మీర్‌పేట్ కార్పొరేషన్-2 అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకురాలు హైందవి దేవిరెడ్డి, గోలి శ్రీనివాస్‌రెడ్డి, విక్కీ సాగర్, కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, కృష్ణ, రాఘవేందర్‌గౌడ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.